నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30°
కనిష్ఠం 16°

నాగర్‌కర్నూల్

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntngkl.com పేజీలు : 16



ఉయ్యాలవాడలోని జ్యోతిరావుపూలే బీసీ గురుకులంలో భోజనాలు చేస్తున్న విద్యార్థులు



జడ్చర్లలో ఈ నామ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

అభివృద్ధి, సంక్షేమంలో..

మనమే నంబర్ వన్

- సీఎం కేసీఆర్ విధానాలే ఇందుకు నిదర్శనం
- అభివృద్ధిని చూసే టీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు
- మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి

14

తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకానికి..

8న శంకుస్థాపన

- హాజరుకానున్న మంత్రి హరీశ్‌రావు
- 'తుమ్మిళ్ల' పూర్తయితే ఆర్డీఎస్ చివరి ఆయకట్టుకు కృష్ణాజలాలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు

16

కడుపునిండా..

సన్నబువ్వ





సెంటర్ స్ప్రెడ్‌లో..

- అన్ని గురుకులాల్లోనూ కామన్ మెనూ
- జనవరి ఒకటి నుంచి అమల్లోకి..
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లో ప్రారంభం
- విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షాతిరేకాలు

ఉడికి ఉడకని అన్నం.. నీళ్ల చారు.. అది కూడా పెట్టకపోయినా అడిగే వాళ్లు లేని దుస్థితి.. గోడలకే పరిమితమైన మెనూ.. ఇలాంటి పరిస్థితుల్లో అర్ధాకలితో చదువులు వెళ్లదీసిన మోడల్ స్కూళ్లు, కేజీబీవీల విద్యార్థులకు మంచిరోజులు వచ్చాయి. సన్నబువ్వతోపాటు గురుకులాల్లో అమలు చేస్తున్న మెనూనే అందరికీ అందజేయనున్నట్లు సర్కార్ నూతన సంవత్సర కానుక అందించింది. అన్ని స్థాయిల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఒకే రకమైన పౌష్టికాహారం అందించేందుకు నిర్ణయించింది. గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలలో కామన్ మెనూను జనవరి ఒకటి నుంచి అమలుకు శ్రీకారం చుట్టింది. విద్యార్థులకు కడుపునిండా పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందిస్తుండడంతో తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- నాగర్‌కర్నూల్ రూరల్



కొల్లాపూర్‌లో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

సావిత్రీబాయి పూలే..

సేవలు మరువలేనివి

- పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి
- విద్యావ్యాప్తికి తోడ్పాటునందించాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు

3

సావిత్రీబాయి పూలే జీవిత చరిత్రను అవగాహన చేసుకొని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని, బాధ్యతతో ముందుకు నడవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలోని ఎంజీకేఎల్ఐ అతిథి గృహం వద్ద సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మంత్రి జూపల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- కొల్లాపూర్‌టౌన్

నాగర్‌కర్నూల్ సబ్ జైలును..

సందర్శించిన డీఐజీ

- ఖైదీలకు సదుపాయాలపై సంతృప్తి
- విడుదలైన ఖైదీలకు జీవనోపాధికై సహాయం

16



Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత
Bank Specialist Officers Exam Special

Model Paper

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order.
A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of
the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191 (c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by
(e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

సావిత్రీబాయి సేవలు మరువలేనివి



సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి
- విద్యావ్యాప్తికి తోడ్పాటునందించాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్‌టౌన్ : సావిత్రీబాయి పూలే జీవిత చరిత్రను అవగాహన చేసుకొని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంజీకేఎల్‌ఐ అతిథి గృహం వద్ద సావిత్రీబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రీబాయి అని, ఆమె కుల, మత భేదాలకు అతీతంగాసమాజాన్ని ప్రేమించిన మహనీయురాలు అని, ఆమె సేవలు మరువలేనివని కొనియాడారు. అందరూ నినాదాలు చేయడానికే పరిమితం కారాదని, సన్మానాలు, దండలు, కేవలం కార్యక్రమాలు నిర్వహించి అక్కడి నుంచి నిష్క్రమించిన తర్వాత ఆశయాలను గాలికి వదిలేయడం మంచి పద్ధతి కాదన్నారు. సావిత్రీబాయి ఇంటి బహిష్కరణ, గ్రామ బహిష్కరణ జరిగినప్పటికీ మహిళలు కూడా చదవాలని ఏకైక లక్ష్యం, పట్టుదలతో జ్యోతిరావుపూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలై దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. విద్యావ్యాప్తి కోసం అనేక పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత సావిత్రీబాయికి దక్కుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు విద్య కోసం, కుల రహిత సమాజం కోసం, మహిళా సాధికారత కోసం, దేశ సమూల మార్పు కోసం పోరాడిన దీశాలి సావిత్రీబాయి అని ఆమెను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి వ్యక్తిగత కార్యదర్శి జేవీ రామారావు, మాజీ ఎంపీపీ గోవింద్‌గౌడ్, విండో చైర్మన్ రఘుపతి రావు, మాజీ విండో చైర్మన్ రామన్‌గౌడ్, ఈజీఎంఎం డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి కృష్ణయ్య, విశ్రాంత హెచ్‌ఎం బిజ్జ దేవదాసు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎక్బాల్, టీఆర్‌ఎస్ యువ నాయకులు సిబ్బేది నర్సింహారావు, మాజీ సర్పంచ్ బాలస్వామి, నాయకులు రమేష్ యాదవ్, ఆహ్మద్‌ఘోరీ, చంద్రశేఖరాచారి, వేణుగోపాల్ యాదవ్, చంద్రశేఖర్‌శెట్టి, నర్సింహగౌడ్, ప్రభాకర్‌గౌడ్, రెడ్డి సత్యం, అన్వర్, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యారంగం అభివృద్ధికి అందరూ సహకరించాలి

కొల్లాపూర్‌టౌన్ : కొల్లాపూర్ నియోజకవర్గంలో విద్యారంగం అభివృద్ధికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజలు అందరూ సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని ఎంజీకేఎల్‌ఐ అతిథి గృ హంలో విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడు లేని విద్యావకాశాలను తెలంగాణ ఏర్పడ్డాక జూనియర్ కళాశాలు, డిగ్రీ, పీజీలాంటి ఉన్నత విద్యను మారుమూల ప్రాంత విద్యార్థులకు సౌకర్యంగా చేపట్టామన్నారు. గ్రామాలలోని విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యారంగాభివృద్ధి ఫలాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు. ముఖ్యం గా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సమావేశంలో ఎంఈవో శ్రీనివాసాచారి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- మంత్రి జూపల్లిని కలిసిన డీఆర్‌డీవో సుధాకర్

కొల్లాపూర్‌టౌన్ : జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాలు, నగర పంచాయతి పరిధిలో వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు ఉపాధిహామీ ఫథకం సిబ్బంది, ఇతర అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం మంత్రి జూపల్లిని పట్టణంలోని ఎంజీకేఎల్‌ఐ అతిథిగృహంలో జిల్లా డీఆర్‌డీవో సుధాకర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈజీఎస్ పథకం కింద ఐఎస్‌ఎల్ నిర్మాణం, డంపింగ్‌యార్డ్, శ్మశాన వాటికలతో పాటు ఉపాధి పథకం కింద కూలీలకు పనిదినాలను కల్పించే విషయాలపై ఆయన వాకబ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి నీతు ప్రసాద్‌తో మంత్రి జూపల్లి ఫోన్లో మాట్లాడుతూ జిల్లాలో ఉపాధిహామీ ఫథకం బకాయి ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం డీఆర్‌డీవో సుధాకర్ మండలంలోని కుడికిళ్ల గ్రామంలో డంపింగ్‌యార్డ్ నిర్మాణాలకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో సుధాకర్ విలేకర్లతో మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాలుగు నియోజవకర్గాల్లో 55వేల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా అందుకు సంబంధించి రాష్ట్ర మంత్రి జూపల్లి ఆదేశం మేరకు కలెక్టర్ శ్రీధర్ ద్వారా అన్ని విధాలుగా మంజూరు తీసుకున్నామని, మరో ఆరువేల ఐఎస్‌ఎల్ నిర్మాణం కోసం మంజూరు తీసుకోవాలని ఆయన వివరించారు. రాబోవు మూడు నెలల్లో ఐఎస్‌ఎల్ నిర్మాణ లక్ష్యాన్ని వందశాతం పూర్తి చేసేందుకు ఈజీఎస్ సిబ్బంది యంత్రాంగం సంపూర్ణ ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఐఎస్‌ఎల్ నిర్మాణం కోసం జిల్లాకు రూ.5 కోట్లు వచ్చాయని, మరో రూ.28కోట్లు రావాల్సి ఉందన్నారు. 45శాతం ఐఎస్‌ఎల్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మిగతా 55శాతం కూడా యుద్ధ ప్రాతిపాదికన నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఐఎస్‌ఎల్ నిర్మాణం కోసం మార్కింగ్ ఇచ్చి నిర్మాణ పనులు చేపట్టిన వెంటనే ఫొటో అప్‌లోడ్ చేసి గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘం అధ్యక్షుల జాయింట్ ఖాతాలో వెను వెంటనే బిల్లులో జమ చేస్తున్నామని, ఆ తర్వాత రెండో దశ నిర్మాణ పనులు పూర్తి కాగానే మిగతా బిల్లులు కూడా చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, లింగాల, పెద్దకొత్తపల్లి, కల్వకుర్తి ప్రాంతాల్లో ఐఎస్‌ఎల్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ తమతమ నివాస గృహాల వద్ద ఐఎస్‌ఎల్ నిర్మాణ పనులు చేపట్టి లక్ష్యం నెరవేర్చేందుకు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఏపీవో బాబు, టీఏ మోహన కృష్ణ ఉన్నారు.



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఆర్‌డీవో సుధాకర్

మహబూబ్‌నగర్ పురపాలక సంఘం

File No. B3/2719/2017, **Date: 02-01-2018**

బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా పట్టణ ప్రజలకు మరియు వ్యాపారస్థులకు తెలియజేయునది ఏమనగా, ఫైలు నెం. బి3/2719/2017, తేది: 30-11-2017 ద్వారా నమస్తే తెలంగాణ తెలుగు దినపత్రిక, మహబూబ్‌నగర్ జిల్లా ఎడిషన్ యందు తేది: 02-12-2017 నాడు, ఈ దిగువ తెలిపిన షాపుల యొక్క లీజుదారులు అద్దెల బకాయిలు మొత్తం, తేది: 08-12-2017 వరకు చెల్లించవలసినదిగా, పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది, ఇంకా ఈ క్రింది చూపబడిన కొంత మంది షాపు లీజుదారులు, ఎలాంటి బకాయిలు చెల్లించలేదు, అట్టి బకాయి షాపు లీజుదారులు వేలం పాట ముందే అనగా తేది: 09-01-2018, మొత్తం బకాయిలు చెల్లించినచో, అట్టి షాపును బహిరంగ వేలం పాట యందు రద్దు పరచబుడును.

కావున ఈ దిగువ తెలిపిన షాపులను లీజు, రద్దు చేస్తు మరియు డిపాజిట్ అమౌంట్‌ను ఉన్నది ఉన్నట్టుగా షరతులకు లొబడి నెలసరి అద్దె ప్రాతిపదికన, కేటాయించుటకు మహబూబ్‌నగర్ పురపాలక సంఘం కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించుటకు నిర్ణయించడమైనది
బహిరంగ వేలము లో పాల్గొనుటకు దరఖాస్తు సమర్పించుటకు చివరి తేది: 10-01-2018, మధ్యాహ్నం 5-00 గం॥ల వరకు బహిరంగ వేలము తేది: 12-01-2018, సమయం: 11-00 గం॥లకు మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు నిర్వహించబడును.

క్రమ సంఖ్య	షాపు నెం.	వైశాల్యం (పొడువు X వెడల్పు) చదరపు అడుగులు	మొత్తం వైశాల్యం చదరపు అడుగులు	గుడ్ విల్ (రూపాయలు)	నెలసరి అద్దె మరియు అదనంగా సర్వీస్ ట్యాక్స్	రూల్స్ ప్రకారంగా కేటాయించబడిన షాపులు
1	2	3	4	5	6	7
1	F15	12.0 x11.2	134.40	100000	4013	జనరల్
2	F16	12.0 x11.2	134.40	100000	4013	జనరల్
3	F17	12.0 x11.2	134.40	100000	4013	జనరల్
4	F19	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
5	F29	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
6	F36	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
7	F37	25.0 x11.2	280.00	200000	7370	జనరల్
8	F38	21.0 x11.2	235.20	150000	6019	జనరల్
9	F39	17.3 x12.20	211.06	150000	6019	జనరల్
10	F45	21.0 x11.2	235.20	150000	6019	జనరల్
11	F49	21.0 x11.2	235.20	150000	6019	జనరల్
12	S16	24.6 x12.1	297.66	150000	6955	షెడ్యూల్ కులములు
13	N6	20.0 x11.20	224.00	150000	6019	షెడ్యూల్ కులములు
14	N7	20.0 x12.40	248.00	150000	6019	షెడ్యూల్ కులములు
15	N9	16.5 x11.60	191.40	100000	5010	షెడ్యూల్ తెగలు
16	N10	16.2 x12.10	196.40	100000	5500	జనరల్
17	N14	23.1 x12.10	279.51	125000	6955	జనరల్
18	N15	23.1 x12.10	279.51	125000	6955	జనరల్
19	N17	24.6 x12.10	297.66	150000	6955	జనరల్
20	K 6/2	23.80 x12.10	287.98	150000	6955	షెడ్యూల్ తెగలు
		Padmavathi Colony (beside SBH Bank)				
21	5	17.0 x10.00	170.00	100000	7323	జనరల్
22	10	17.00 x10.00	170.00	100000	7323	జనరల్

వేలము నిబంధనలు

1. పై పట్టిక కాలమ్ నెం.5లోచూపించిన గుడ్‌విల్ డబ్బులు, శ్రీయుత కమీషనర్, మహబూబ్‌నగర్ పురపాలక సంఘం పేర ఏదైన జాతీయ బ్యాంకులో తీసిన డిమాండు డ్రాఫ్టును నిర్ధారిత దరఖాస్తుతో పాటు జతచేసి పైన చూపిన దరఖాస్తు సమర్పణ తేదిలలో మున్సిపల్ కార్యాలయములో సమర్పించి రశీదు పొంది, ఆయా దుకాణములకు నిర్ణయించిన బహింరగ వేలము తేది మరియు సమయమున జరుగు వేలము పాటలో పాల్గొనవలెను.
2. దరఖాస్తుతో పాటు (1) నివాస ధృవీకరణ పత్రము లేదా రేషన్ కార్డు (2) కుల ధృవీకరణ పత్రము (3) నో డ్యూ సర్టిఫికేట్.
3. వేలములో ఎక్కువ మొత్తంకి షాపు దక్కించుకొనటువంటి వారు ధృవీకరణ పొందిన రోజు నుండి 7 దినములలో పాట పాడినటువంటి నెలసరి అద్దె ఆరు 6 మాసములకు అడ్వాన్సు రూపములో మరియు గుడ్‌విల్ అమౌంట్‌తో పాటు కార్యాలయములో చెల్లించి రశీదు పొందవలెను. లేని యెడల దరావత్తు సొమ్ము వాపసు ఇవ్వబడదు.
4. షాపు కేటాయింపు పత్రము పొందిన తేది నుండి 30 రోజులలో లీజ్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ శాఖ వారి ద్వారా విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెను మరియు షాపు కేటాయింపు పత్రము పొందిన 7 రోజులలో లీజ్ డీడ్ రిజిస్ట్రేషన్ సంబంధించి వేలములో నిర్ణయించబడి నెలసరి అద్దె ప్రకారము 9 సం॥ల అద్దె విలువ పై 1 శాతం రుసుమును స్టాంప్ డ్యూటి మరియు రిజిస్ట్రేషన్ నిమిత్తము పురపాలక సంఘ కార్యాలయములో విధిగా చెల్లించవలెను.
5. వేలములో నిర్ధారించబడిన నెలసరి అద్దెను ప్రతి నెల విధిగా 10వ తారీఖు లోపు చెల్లించవలెను. నిర్ణీత గడువు నుండి 30 రోజులలో అద్దె చెల్లించని యెడల లీజు రద్దు చేయబడును.
6. వేలములో పాల్గొనువారు పురపాలక సంఘంకు ఎలాంటి బకాయి ఉండరాదు.
7. వేలములో ఎటువంటి కారణము తెలుపకుండా రద్దు పరచి తిరిగి వేలము వేయుటకు మరియు వేలమును వాయిదా వేయుటకు కమీషనర్ గారికి అధికారము కలదు.
8. ఇట్టి వేలము కౌన్సిల్ ఆమోదమునకు లోబడి యుండును.
9. బహిరంగ వేలములో ఎక్కువ మొత్తము పాట పాడిన వారికి వేలము పాట హక్కు వర్తింపుచేయబడును.
10. వేలము షాపు పొందిన వారు ఎట్టి పరిస్థితులలో కూడ ఇతరులకు సబ్ లీజు / కిరాయి ఇవ్వకూడదు.
11. అగ్రిమెంటులోని నిబంధనలను అతిక్రమించిన యెడల ఏ విధమైన ముందస్తు నోటీసు లేకుండా లీజును రద్దు పరిచి తిరిగి వేలము వేయు అధికారము కమీషనర్ గారికి ఉండును.
12. మిగతా వివరములు కార్యాలయము పనివేళలో తెలుసుకొనవచ్చును.
13. వేలములో పాల్గొనదలచిన వారు రూ.100/-లు కార్యాలయములో చెల్లించి దరఖాస్తు ఫారము పొందగలరు.
14. ఒక షాపులో విజయవంతంగా బిడ్ గెలిచిన వారు మరొక షాపు వేలములో పాల్గొనుట నిషేదించనైనది.
15. ప్రభుత్వము అనుమతించిన వ్యాపారములు మాత్రమే చేయవలెను.
16. మున్సిపల్ చట్టము నిషేధించిన వ్యాపారములు కూడా పై షాపులలో నిర్వహించరాదు.
17. ప్రభుత్వ ఉద్యోగి / మున్సిపల్ ఉద్యోగులు షాపు బహిరంగ వేలములో పాల్గొనుటకు అనర్హులు.
18. నెలసరి అద్దెపై సర్వీసు చార్జీలు సెంట్రల్ ఎక్స్‌చేంజ్ వారికి చెల్లించుటకు మరియు ఇతర ట్యాక్స్‌లు ప్రభుత్వము వారిచే విధించునటువంటివి అదనముగా చెల్లించాలి.

సం/- కమీషనర్
మహబూబ్‌నగర్ పురపాలక సంఘం

స్ఫూర్తి ప్రదాత సావిత్రీబాయి పూలె

- ఘనంగా సావిత్రీబాయి జయంతి వేడుకలు
- నివాళులర్పించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు, విద్యార్థులు

అచ్చంపేట టౌన్ : తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రీబాయి పూలే అందరికీ ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు. సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రీబాయి స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో టీ మాస్ మండల అధ్యక్షుడు ఎంఎం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు నంద్యాల మాజీ ఎమ్మెల్యే నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జీఎస్ఎన్ బీఎడ్ కళశాలతో పాటు, వివిధ కళాశాలలు, పాఠశాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల ఆద్వర్యంలో జయంతి వేడుకలు నిర్వవహించారు. జీఎస్ఎన్ కళాశాలలో సిబ్బంది విద్యార్థులుఏ కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అచ్చంపేట ఎంఈఓ చందూ నాయక్, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి, హెచ్ఎం అనుసూయా దేవి, వెంకటేశ్వర్లు,పాండు తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

సావిత్రీబాయి పూలే జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ జహంగీర్‌యాదవ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్వేరోస్ సంస్థ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎం భరతి, ఉపాధ్యాయులు రమాదేవి, క్రిష్టియాన, అలివేలు, లక్ష్మి, భామిని, స్వేరోస్ శేఖర్, సైదులు పాల్గొన్నారు.

మన్ననూర్‌లో..

అమ్రాబాద్ రూరల్ : మండలంలోని మన్ననూర్ గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలయ్య, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేష్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరంజన్, నర్సింహా, జమాల్, రవీందర్ రెడ్డి, యువజన నాయకులు రవికుమార్, శ్యామ్, యాదగిరి, కృష్ణయ్య, పర్వతాలు, పెద్దహుస్సేన్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

పదరలో..

మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సావిత్రీబాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణయ్య, ఉపాధ్యాయులు ధన్‌సింగ్, చందులాల్, లక్ష్మణ్, నానకమ్మ, నిరంజన్ పాల్గొన్నారు.


అచ్చంపేట టౌన్ : సావిత్రీబాయి పూలె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

బల్మూరులో..

మండలంలోని జినుకుంట, అనంతవరం, కొండనాగుల, తుమ్మన్‌పేట, బల్మూరు కేజీబీవీ తదితర గ్రామాల్లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆశోక్, రమేష్, నరేష్, రాజు, లింగం, సాయిబాబు, చంద్రు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

మండల కేంద్రంలోని పాతబస్టాండ్‌లో టీ మాస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువులు వక్తలు మాట్లాడుతూ మహిళలకు చదువు నేర్పిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె నిరంజన్, హెచ్ఎం తాహేర్‌పాష, ఆయా సంఘాల నాయకులు బాలాజీనాయక్, బోట్కరాజు, అరుణ్‌కుమార్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలో..

సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటు చేసిన వేదికపై టీ మాస్ ఫోరం, స్థానిక బాలికల పాఠశాల, స్వేరోస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ అరుణ నర్సింహారెడ్డి, జడ్పీటీసీ కట్టా సరితా అనంతరెడ్డి, బొల్లె లక్ష్మయ్య, పాత్కుల రామచంద్రయ్య, నాగరాజు, శ్రీరాములు, నిరంజన్, బాలయ్య, లింగస్వామి, కృష్ణ, తిర్మలయ్య, కృష్ణయ్య, శేఖర్, బాలికల పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, విజయ్‌కుమార్, రేణయ్య,శ్రీకాంత్ భీమయ్య, రామ చంద్రయ్య నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.


అమ్రాబాద్ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ జహంగీర్ యాదవ్


బల్మూరు : నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మెరుగైన ఫలితాలకు కృషి చేయాలి

పదర : విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంబాబు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలను టీఆర్ఎస్ నేతలు సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. తాగునీటి సమస్య ఉండడంతో ఫోన్‌లో ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ లింగయ్య, ఇన్‌చార్జి కృష్ణయ్య, గ్రామ అధ్యక్షుడు తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ ముత్యాలు, యాదవ సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య, గ్రామ రైతు సమితి కోఆర్డినేటర్ రాజు, టీఆర్ఎస్ నాయకులు జీటీ యాదవ్, బక్కన్న, శివ, పెద్దులు, శ్రీను, ఎల్లయ్య పాల్గొన్నారు.

పేదరెడ్డి కులస్తులకు ప్రభుత్వం చేయూత

అచ్చంపేట టౌన్ : పేద రెడ్డి కులస్తులకు తెలంగాణ ప్రభుత్వం చేయూతనిస్తూ ప్రోత్సహిస్తుందని రెడ్డి సేవా సమితి జిల్లా ఫౌండర్ చెన్నారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రెడ్డి భవన్‌లో అచ్చంపేట తాలూకా రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద రెడ్లకు కల్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపజేయడమే కాకుండా వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ రెడ్ల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు రామకృష్ణారెడ్డి, సరిత అనంతరెడ్డి, ఎంపీపీ అరుణ, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, సురేందర్‌రెడ్డి, గోవర్దన్‌రెడ్డి, సీఎం రెడ్డి, గోపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ భీమారాణి పాల్గొన్నారు.

స్వచ్ఛతే లక్ష్యంగా పని చేయాలి

అచ్చంపేట టౌన్ : పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పట్టణ 12,14వ వార్డుల కౌన్సిలర్లు శ్రీనివాస్, మనోహర్ ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని 12వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది ఖాన్, శమంత, అలివేల, మంగమ్మ, లక్ష్మమ్మ ఉన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

లింగాల : భీమా కోరేగావ్ పోరాటానికి 200యేండ్లు పూర్తి కావడంతో సోమవారం మహారాష్ట్రలో దళితులు విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తుండగా ఏక్తా అఘాడీ, శివరాజ్, ప్రతిష్టాన్ లాంటి సంస్థలు దాడిచేయడం అమానుషమని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నేతలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల్పంచారు. దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారు. దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

రేపటి నుంచి సామాజిక తనిఖీ

ఉప్పునుంతల : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉప్పునుంతల మండలంలో 2016 ఆగస్టు 31 నుంచి 2017 అక్టోబర్ వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై శుక్రవారం నుంచి సోషన్ ఆడిట్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్‌రావు, ఈజీఎస్ ఏపీవో సుదర్శన్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. 15 గ్రామ పంచాయతీలు, 20 అనుబంధ గ్రామాల్లో జరిగిన పనులకు సంబంధించి ఖర్చు చేసిన రూ.4కోట్ల 12లక్షల 6వేల 948 నిధులకు సంబంధించి పనులపై సామాజిక తనీఖీ బృందాలు గ్రామాల్లో తిరిగి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

సకాలంలో బిల్లులు వసూలు చేయాలి

ఉప్పునుంతల : మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో ఫిబ్రవరి చివరి వారంలోగా ఇంటి బిల్లులు, నల్లా బిల్లులను సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వసూలు చేయాలని ఈవోపీఆర్డీ గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటి బిల్లులు రూ.13లక్షలు,నల్లా బిల్లులు రూ.19 లక్షలు బకాయి ఉన్నాయని, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వసూలు చేయాలని ఆయన సూచించారు.అదేవిధంగా 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 10శాతం నిధులను స్వచ్ఛభారత్ కింద చెత్తను తరలించడానికి రిక్షాల కోసం వాడుకోవచ్చని ఆయన తెలిపారు.

టీమాస్ యాత్రను విజయవంతం చేయండి

బల్మూరు : గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఈ నెల 10వ తేదీ నుంచి జరిగే టీమాస్ యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు నంద్యాల నర్సింహ్మారెడ్డి కోరారు. బల్మూరులో అన్ని కులాల సంఘల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో పర్వతాలు, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన అవసరం

బల్మూరు : గ్రామాల్లో ప్రజలకు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రగతి కళాశాల ప్రిన్సిపాల్ జగపతిరావు, ఏవోడీ కృష్ణారావు అన్నారు. బుధవారం మండలంలోని గట్టుతుమ్మెన్, ఇప్పకుంట గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామాల అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధు, పీవోలు రవిందర్‌గౌడ్, శ్రీనివాసులు, లక్పతీచౌహన్, మల్లయ్య, హెచ్ఎం మంజురుఅహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్గీకరణకు ఆమోదం తెలపాలని వినతి

అమ్రాబాద్ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నేతలు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ నెల 5న పార్లమెంట్ సమావేశాలు ముగుస్తుండటంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్ష నేతలతో వెళ్లి బిల్లు ఆమోదించేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నేతలు వెంకటయ్య, అనీల్‌కుమార్, రాజు, రాము అంబిక, హారతి, పుష్పలత, రజిత తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

అమ్రాబాద్ : పశువులలో గాలికుంటు వ్యాధి సోకకుండా పశువైద్యశాఖ ఆధ్వర్యంలో మండలంలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం వైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. గ్రామంలో పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది జనార్దన్, నాసర్, విష్ణు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

అమ్రాబాద్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం పాండు అన్నారు. బుధవారం పాఠశాలలో 1962-63 సంవత్సరంలో పదో తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థి శంకరయ్య రూ.30వేల విలువగల పది గ్రీన్ బోర్డులను పాఠశాలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి శంకరయ్యను జీహెచ్ఎం, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్, దశరథం, పూమ్యా, లింగారెడ్డి, నారాయణ, గోపిసింగ్, సీతారాం, కౌసల్య, కృష్ణవేణి పూర్వ విద్యార్థులు చక్రపాణి, జమీల్, ఎంవీ ఫౌండేషన్ వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

లింగాల : క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని ఎస్ఐ విష్ణు అన్నారు. బుధవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్ర డానియల్ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ పోటీలను ఎస్ఐ ప్రారంభించారు. ఆయా ప్రాంతాల నుంచి మొత్తం 58మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా, అందులో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన 18మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు శ్రీకాంత్ తెలిపారు.

కొల్లాపూర్

ntnews.com ntngkl.com

నేడు తాపీ మేస్త్రీలకు వృత్తి నైపుణ్యంపై శిక్షణ

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండలి సాకారంతో భవన నిర్మాణ తాపీ మేస్త్రీలకు వృత్తి నైపుణ్యంపై గురువారం పట్టణంలోని మినీ స్టేడియంలో ఉచిత శిక్షణ ప్రారంభించనున్నట్లు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, ఏడీ శివశంకర్‌లు తెలిపారు. లేబర్ రిజిస్ట్రేషన్ కార్డు ఉండి 18నుంచి 45 సంవత్సరాల్లోపు ఉన్న వారు 15 రోజుల ఈ శిక్షణ శిబిరానికి అర్హులని వారు పేర్కొన్నారు. శిక్షణ కాలంలో రోజుకు రూ.300లు స్టైఫండ్ ఇవ్వడంతో పాటు భోజనం, టిఫిన్, బూట్లు, హెల్మెట్లు, టీషర్ట్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ అనంతరం భవన నిర్మాణ కార్మికులకు సర్టిఫికెట్‌ను ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరానికి భవన నిర్మాణ కార్మికులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

7న గజ్వేల్ సభను విజయవంతం చేయండి

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న ఆయుతధర్మ దీక్ష సభను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ అధ్యక్షుడు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎండీ రబ్బానిపాషా, పెంట్లవెల్లి మండలాధ్యక్షులు రాజేష్, రమేష్‌నాయక్‌లు పిలుపునిచ్చారు. గజ్వేల్ సభకు సంబంధించిన ధర్మదీక్ష గోడ పత్రికలను బుధవారం సాయంత్రం పట్టణంలోని ఎంఆర్‌సీ కార్యాలయం ఆవరణలో ఎంఈవో శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు

కొల్లాపూర్‌టౌన్ : నగర పంచాయతీ పరిధిలో రోడ్లవెంట కానీ, ఇతర ప్రదేశాల్లో ఎవరు కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని నగర పంచాయతీ కమిషనర్ రామలింగం అన్నారు. బుధవారం నగరపంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం మున్సిపల్ శాఖ నగరపంచాయతీ పరిధిలో ఫ్లెక్సీల వినియోగాన్ని నిషేధించిందని, అందువల్ల రాజకీయ పార్టీలు, భక్త బృందాలు, ఇతర ప్రజాసంఘాలు, యువజన సంఘాలు ఈ విషయాన్ని గమనించి నగరపంచాయతీ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

పెద్దకొత్తపల్లి : మండలంలోని చంద్రబండతండాలో బంజార భవన నిర్మాణం కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.10.50లక్షలు నిధులు మంజూరు చేశారు. దీంతో జడ్పీటీసీ హన్మంత్‌నాయక్, పెద్దకొత్తపల్లి జడ్పీటీసీ వెంకటయ్యలు ఎస్టీ కమ్యునిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు విష్ణు, గిరిజన సంఘం నాయకులు శంకర్‌నాయక్, టీఆర్‌ఎస్ నాయకులు శ్రీకృష్ణ, శ్రీహరిరావు, కొండల్‌రావు, మాజీ సర్పంచ్ బాలు ఉన్నారు.

విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : విద్యార్థిని, విద్యార్థులు సమాజానికి సేవాభావంతో పనిచేయాలని ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామాపూర్‌లో ఏడు రోజుల ఎన్‌ఎస్‌ఎస్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ వెంకటేశం, వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, కళాశాల బృందం పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన పర్యవేక్షణ బృందం

కొల్లాపూర్‌టౌన్ : పట్టణంలోని గాంధీ మెమోరియల్ హైస్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలను రాష్ట్ర స్థాయి పాఠశాలల పర్యవేక్షణ బృందం బుధవారం పర్యవేక్షించింది. కార్యక్రమంలో నరేష్, సీతారామరావు, జీహెచ్‌ఎం తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రంగినేని కృష్ణ, రహీం, సుధాకర్‌సింగ్, కుర్మయ్యలు పాల్గొన్నారు.

స్థల సేకరణ వేగవంతం చేయాలి

కొల్లాపూర్‌టౌన్ : కొల్లాపూర్ పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన స్థలాలను సేకరించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్డీవో శ్రీనివాసులు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పట్టణ సమీపంలో అమరగిరి రోడ్డు వద్ద సర్వే నం.130లో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ సరస్వతి, డిటి ఎక్బాల్, ఎంఆర్‌ఐ రాజేశ్వరిలు ఉన్నారు.

విద్యార్థులకు కంటివైద్య శిబిరం

పెద్దకొత్తపల్లి : మండలంలోని యాపట్ల, పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ కవిత విద్యార్థులకు కంటి సమస్యలపై పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, విద్యార్థులు ఉన్నారు.

సావిత్రీ బాయి సేవలు చిరస్మరణీయం

- ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి
- నివాళులర్పించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు
- వివిధ వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు


కొల్లాపూర్‌లో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : చదువుల తల్లి సావిత్రీ బాయి పూలే సేవలు చిరస్మరణీయమని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. పట్టణంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో, ఎస్సీ ఏ బాలుర హాస్టళ్లలో బుధవారం అధికారులు పాండు నాయక్, సత్యనారాయణ యాదవ్ సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీ బాయి చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. బాలికల గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థిని సావిత్రీబాయి పూలే వేషధారణలో ఆకట్టుకుంది. అలాగే పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ప్రజావికాస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కలమంద శేఖర్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రాములు యాదవ్, సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్ యాదవ్, సురేందర్‌సింగ్, రాంచందర్, నాగరాజు, చందు మాదిగ పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

సావిత్రీ బాయి పూలే 187వ జయంతిని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ వెంకటరమణ, సర్పంచ్ కోట్ల సురేందర్‌లు పాల్గొని సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు హన్మంతు, కురుమయ్య, కృపవరం, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కోడేరులో..

మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రీ బా యి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువసేన నాయకులు ఆదిసోమనాథ్, టీమాస్ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

మండలంలోని వివిధ పాఠశాలల్లో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల విద్యావనరుల కేంద్రంలో పూలే చిత్ర పటానికి జడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీడీవో రాంమోహన్, ఎంఈవో శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు పాల్గొన్నారు.


కొల్లాపూర్ ఎస్సీ హాస్టల్‌లో పూలే జయంతి వేడుకలు



పెంట్లవెలిలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



పెద్దకొత్తపల్లిలో పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

చురుకుగా అంతర్గత పైప్‌లైన్ పనులు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : మిషన్ భగీరథ పథకంలో భాగంగా కొల్లాపూర్ పట్టణంలోని అన్ని వీధుల్లో అంతర్గత పైప్‌లైన్ విస్తరణ పనులు జరుగుతున్నాయి. బుధవారం సీసీ రోడ్ల అంచులను పగులగొట్టి జేసీబీ సాయంతో కాలువలు తవ్వి పైప్‌లైన్‌ను అమర్చుతున్నారు. అలాగే కొల్లాపూర్ పట్టణం నుంచి కిలో మీటరున్నర దూరంలో ఉన్న చుక్కాయిపల్లికి వెళ్లే ప్రధాన రహదారి పొడువున పైప్‌లైన్ విస్తరణ పనులకు అడ్డంకిగా నీరు ఊరడంతో నీటిని మోటర్‌తో తోడేస్తున్నారు. అలాగే జాయింట్లను అక్కడక్కడ అమర్చే పనులు జరుగుతున్నాయి. కొల్లాపూర్-నాగర్‌కర్నూల్ ప్రధాన రోడ్డులో అంకిరావ్‌పల్లి ప్రధాన పైప్‌లైన్ పలుమార్లు నీరు లీకేజీ అవుతుండడంతో జనరేటర్ సాయంతో పైపుల జాయింట్లను వెల్డింగ్ చేస్తున్నారు. తాగునీటి సరఫరాకు మూహూర్తం దగ్గర పడుతుండడంతో ఆయా గ్రామాల్లో అసంపూర్తిలో ఉన్న పైప్‌లైన్ పనులు యుద్ధ ప్రాతిపాదికన కొనసాగుతున్నాయి.


పైప్‌లైన్ కాలువలో నీటిని మోటర్‌తో తోడుతున్న దృశ్యం

స్వచ్ఛ గ్రామాల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం


లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న దృశం

పెంట్లవెల్లి : తెలంగాణలో స్వచ్ఛ గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని సర్పంచ్ కోట్ల సురేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లు నిర్మించుకున్న 10మందికి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం రూ.12వేలు మంజూరు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సైదులు, నాయకులు మౌలాలి, మోహన్ కుమార్, కృపవరం ఉన్నారు.

రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ

పెద్దకొత్తపల్లి : మండలంలోని మరికల్ గ్రామంలో ఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థ ద్వారా యాపట్ల, మరికల్, తీర్నాంపల్లి, దేదినేనిపల్లి గ్రామాలకు చెందిన 52 మంది రైతులకు ఆ సంస్థ కో ఆర్డినేటర్ వెంకటేష్ స్ప్రింక్లర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తిగా వెనకబడ్డ గ్రామాలను గుర్తించి తక్కువ ధరకు స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయ సాగు విధానంపై అవగాహన కల్పిస్తూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకొని స్ప్రింక్లర్లు, డ్రిప్ పద్ధతుల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీటీ సంస్థకు చెందిన చంద్రానాయుడు, ఉపేందర్‌రెడ్డి, ఇర్ఫాన్, చంద్రశేఖర్, వెంకటస్వామి, రమేష్‌లు ఉన్నారు.

పోస్టర్లు విడుదల

కోడేరు : మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం మత్స్యకార మహా గర్జన వాల్ పోస్టర్లను నాయకులు విడుదల చేశారు. ఈనెల 5న శంషాబాద్‌లో తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో మత్స్య మహాగర్జన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు ఎంశ్రీనువాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ పనులపై సమీక్ష

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో ఎంపీడీవో రాంమోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులు, బిల్లులు పెండింగ్‌లో లేకుండా చేయాలని సూచించారు. రబీ సీజన్ అయిపోయిన వెంటనే రైతుల పొలాల్లో ఉపాధిహామీ పనులు కల్పించాలని, గ్రామాల్లో ఎన్ని మరుగుదొడ్లు మంజూరయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, మిగిలిన వాటిని పూర్తి చేయించక పోవడానికి కారణమేమిటో పూర్తి చేయించాలని సిబ్బందికి సూచించారు. ఉపాధిహామీ పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలు వందశాతం పూర్తి చేయని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

యువకుడికి గాయాలు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : మండలంలోని నార్లాపూర్ రాంనాయక్‌తండాకు చెందిన జగపతి (22) అనే యువకుడు మోటర్ బైక్‌పై బుధవారం ఉదయం కొల్లాపూర్‌కు వస్తూ ప్రమాదవశాత్తున బైక్ అదుపుతప్పి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం ఎల్లూరు సమీపంలో మిషన్ భగీరథ పథకం చేరువలో ఉన్న రోడ్డుపై చోటు చేసుకుంది. గాయాలైన జగపతిని వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రథమ చికిత్స చేసిన డాక్టర్ శ్రావణ్‌కుమార్ క్షతగాత్రుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ప్రత్యేక వాహనంలో మహబూబ్‌నగర్‌కు తరలించారు. ఈ విషయం తెలిసిన టీఆర్‌ఎస్ నాయకుడు, ఎంపీటీసీ రామన్‌గౌడ్ మహబూబ్‌నగర్‌కు వెళ్లారు.



ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

గురుకులాల కార్యదర్శిని కలిసిన.. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

లింగాల : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు నిరంజన్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి బాలరాజు, నాయకులు నరేందర్, వెంకటేష్, అనిల్, బాలయ్య కలిసి పుష్ప గచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంపు, ఉద్యోగ భద్రత తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, సానుకులంగా స్పందించినట్లు వారు తెలిపారు.

లింగాయత్ సమన్వయ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్



నాగర్‌కర్నూల్ టౌన్ : లింగాయత్ సమన్వయ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగర్‌కర్నూల్‌కు చెందిన బర్మని మల్లికార్జున్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ ముస్తాపురే నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో బసవ భవన్ నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని కులాలకు ఇస్తున్నట్లుగానే లింగాయత్‌ల బసవ భవన్ నిర్మాణానికి 5 ఎకరాల స్థలం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఇదిలా వుండగా చిన్న వయస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్ ఎంపిక కావడం పట్ల జిల్లా లింగాయత్ నాయకులు సురేష్, రాజేష్, గోపిశెట్టి, శివ, రవి, రాచోటి సంతోష్, బొమ్మిశెట్టి శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు.

వైద్య సేవలు మెరుగుపర్చాలి

- ఆశ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

బిజినేపల్లి : గ్రామీణ స్థాయిలో వైద్య సేవలను మరింత మెరుగుపర్చాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్ అన్నారు. బుధవారం మండలంలోని పాలెం గ్రామంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆశ కార్యకర్తల హోం బేస్డ్ నియోనిటల్ కేర్ మూడవ రౌండ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని ఆశ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలింతలు, నవజాత శిశువులు తీసుకోవ్వాన జాగ్రత్తల గురించి వివరించారు. పూర్తిగా ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్పిస్తారని, ప్రతి కార్యకర్త శ్రద్ధగా నేర్చుకోవాలని, ఈ శిక్షణలో పలు అంశాలపై చర్చ ఉంటుందన్నారు. పరీక్షలో ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. అనంతరం శిక్షణకు హాజరైన వారికి కరదీపికలను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు, డీఎంఏ శ్రీనివాస్, విజయలక్ష్మీ, నర్సమ్మ, మణి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణకు సంబంధించిన కరదీపికను అందజేస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

రాష్ట్రస్థాయి పోటీలకు మార్చాల విద్యార్థులు

కల్వకుర్తి రూరల్ : మండలంలోని మార్చాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం వివేకానంద, పీఈటీ రవిగౌడ్‌లు బుధవారం తెలిపారు. గతనెల అచ్చంపేట ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడాకారుల ఎంపికలో పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు సాజిద్,అశ్విని, శివకుమార్, లాప్యా, శివకుమార్, మహేష్, ఈశ్వర్‌లు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు ఈనెల 8,9 వతేదీలలో రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలో జరిగే పోటీలలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ వట్టిపు కృష్ణయ్య క్రీడాకారులకు క్రీడాదుస్తులను అందించి అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నాలుగు నియోజకవర్గాలకు.. విద్యా ఇన్‌చార్జీలు వీరే

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విద్యా పరమైన అంశాలపై పరిశీలకులుగా జిల్లా కలెక్టర్, నలుగురు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను ఇన్‌చార్జీలుగా కేటాయించినట్లు జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. వారికి కేటాయించిన నియోజకవర్గాల్లో విద్యపరమైన అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. డీఈవో ఆదేశాలను అనుగుణంగా నియోజకవర్గ పరిశీలకులు వ్యవహరించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉన్న నోడల్ ఆఫీసర్ కుర్మయ్య, వరలక్ష్మీ, ఎస్‌వో శ్రీ.అహ్మద్, ఎస్‌వో-1ల సమన్వయంతో నియోజక వర్గ విద్యా పరిశీలకులు విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. వీరిలో చంద్రశేఖర్, జీహెచ్‌ఎం జిల్లా పరిషత్ హైస్కూల్ దేవునితిరుమలాపూర్ పెద్దకొత్తపల్లి మండలం కొల్లాపూర్ నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా, అలాగే తిరుపతయ్య జీహెచ్‌ఎం, జడ్పీహెచ్ఎస్ నడిమపల్లి, అచ్చంపేట మండలం అచ్చంపేట నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా, చంద్రశేఖర్ రెడ్డి జీహెచ్‌ఎం, జడ్పీహెచ్ఎస్ జూపల్లి, చారకొండ మండలం కల్వకుర్తి నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా నియమించారు. ప్రకాష్‌శర్మ జీహెచ్‌ఎం జడ్పీహెచ్ఎస్ పెద్దూరు మండలం తెలకపల్లి, నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి ఇన్‌చార్జీలుగా వ్యవహరించనున్నారు.

ఎంజేఆర్ సేవలు అభినందనీయం

- నేటి నుంచి సంక్రాంతి ముగ్గుల పోటీలు
- మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి
- విలేకరుల సమావేశంలో మహిళా ప్రజాప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న మహిళా ప్రజాప్రతినిధులు

నాగర్‌కర్నూల్ టౌన్ : నియోజకవర్గంలో ఎంజేఆర్ ట్రస్టు సేవలు అభినందనీయంగా వున్నాయని మహిళా ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంజేఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలను మహిళాలోకం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 4,5,6 తేదీల్లో మూడురోజుల పాటు గ్రామస్థాయి నుంచి నిర్వహించే ముగ్గుల పోటీల్లో మహిళలు పాల్గొనాలని కోరారు. అక్కడ గెలుపొందిన వారికి మండల స్థాయిలో 10,11 తేదీల్లో పాల్గొనే అవకాశం వుంటుందన్నారు. గత ఐదేళ్ళుగా మహిళల్లో చైతన్యం తెచ్చేందుకు ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి సంక్రాంతి వేడుకలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యఅతిథిగా 12వ తేదీన ట్రస్టు డైరెక్టర్ జమున వస్తారని, పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకాలను అందజేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో తిమ్మాజిపేట, తాడూరు ఎంపీపీ జయలక్ష్మి, సుధారాణి, లక్ష్మారం, పాలెం సర్పంచ్‌లు పల్లవి, సుమలత, నాగర్‌కర్నూల్ మాజీ సర్పంచ్ సంధ్యారాణి, కౌన్సిలర్లు పద్మమ్మ, కల్పన, లక్ష్మి, రేణుక, పట్టణ మహిళా అధ్యక్షురాలు పద్మ, భ్రమరాంబ, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ Hyderabadలో మా ప్రముఖ కంపెనీలో Job చేయుటకు యువకులు కావలెను. Fixed Salary: 12,000+ Incentive (No Target), Quali: 10th/Inter/Degree Pass/Fail, కన్సల్టెన్సీ కాదు. Freshersకు 2నెలలు Training ఇచ్చి fixed Salary ఇవ్వబడును. Age: 18-28 yrs, Ameerpet, Hyderabad, Maathrubhoomi Housing Pvt.Ltd. Ph: 9849973149 NT-0087

★ స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పార్ట్ & ఫుల్ టైమ్ : అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M-F, Age: 20 Years + Ph: 8333862650/ 7013754623. NT-197202

ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128. NLG_10606

★ జాబ్ గ్యారంటీ: మీ జిల్లాలలో నూతనంగా ప్రారంభించిన కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI అల్ ట్రేడర్స్, ఇన్‌చార్జ్‌స్, జీ: 18,000/- - 24,000/- రూం+భో॥ ఫ్రీ Age: 18-35, 5th - డిగ్రీ. Ph: 9703417043/ 8367642170 NT-180

★ Hydలోని ప్రముఖ స్టార్ హోటల్స్‌కి హౌస్ కీపింగ్ బాయ్స్ & కిచెన్ క్లీనింగ్ బాయ్స్ వెంటనే కా॥. జీ॥ 9500/- / 8గం॥, 26 రోజులు, రూం+భోజనం కల్పించబడును. Ph: 7093153181, 9573531688. NT-8773

ఉద్యోగ అవకాశాలు

★ Govt(R) సంస్థనందు మీ జిల్లా/మండలాల్లో పర్మినెంట్ ఉద్యోగాలు చేయుటకు స్త్రీ/పు. కావలెను. అ: 10th, ITI, డిగ్రీ, వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శర్వాణి గ్రూప్స్, HNK, Wgl. Cell: 8790340182 NTW-187456

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt
Rs. 150/- Only (B/W)
Additional Line 40/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777651
9182777794

కల్వకుర్తి

ntnews.com ntngkl.com

సావిత్రీ బాయి పూలేను.. స్ఫూర్తిగా తీసుకోవాలి

- బహుజన కులాలకు విద్యను అందించిన విద్యాదాయిని
- ఘనంగా సావిత్రీ బాయి జయంతి వేడుకలు
- నివాళులర్పించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు


కల్వకుర్తి రూరల్ : విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న డీఎస్పీ ఎల్‌సీ నాయక్

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : బహుజన కులాలకు విద్యను అందించిన విద్యాదాయిని సావిత్రీ బాయి పూలే అని వక్తలు పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో సావిత్రి బాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సావిత్రి బాయి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వంగూరు మండలం పోల్కంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీ బాయి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. సావిత్రి బాయి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులు చందన, వాణి, హేమలతలను సన్మానించారు. సావిత్రి బాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి బాలిక సమాజ హితం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకట ప్రసాద్, ఉపాధ్యాయులు రవీందర్, చంద్రశేఖర్, పరుశరాములు, రామలింగం, కాశీనాథం, పీఈటీ బాలస్వామి పాల్గొన్నారు.

స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ నాయకులు సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యావ్యాప్తికి సావిత్రీ బాయి కృషి ఎనలేనిది

కల్వకుర్తిరూరల్: విద్యావ్యాప్తికి సావిత్రీ బాయి చేసిన కృషి ఎనలేనిదని ఆమె ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని డీఎస్పీ ఎల్‌సీ నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో స్వేరోస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బిసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

కల్వకుర్తిటౌన్: పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గుండోజు గంగాధర్, న్యాయవాది మల్లెపల్లి జగన్ బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్యా దినోత్సవంగా పాటించాలి..

వెల్దండ : తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే జయంతిని ప్రభుత్వం మహిళా విద్యా దినోత్సవంగా పాటించాలని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సావిత్రీ బాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల యువనాయకులు జంగిలి యాదగిరి, ఆనంద్, నిరంజన్, అంజయ్య, శ్రీను, అనిల్, రాము ఉన్నారు.

సావిత్రీ బాయి సేవలు చిరస్మరణీయం

చారకొండ : దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల విద్య, అభ్యున్నతికి నిరంతరం పోరాడిన సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గురువయ్యగౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గజ్జె యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ నేతలు రాధకృష్ణ, శ్రీనివాస్, వెంకటేష్, టీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు గుండె యాదగిరి పాల్గొన్నారు.

ఊర్కొండలో..

మండలంలోని మాధారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

వంగూరులో..

వంగూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీ బాయి జయంతి వేడుకలను మండల స్వేరోస్ ఆధ్వర్యంలో, టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి, స్వేరోస్ మండల అధ్యక్షుడు రవీంధ్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


వెల్దండ : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మాధారంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


చారకొండలో నివాళులర్పిస్తున్న దృశ్యం


మాధారంలో నివాళులర్పిస్తున్న దృశ్యం


వంగూరులో నివాళులర్పిస్తున్న ఎంపీపీ

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

కల్వకుర్తిటౌన్ : పట్టణంలోని గిరిజన బాలికల పాఠశాలలో బుధవారం సావిత్రీ బాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని బీసీ సబ్‌ప్లాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి టీఆర్‌ఎస్ కౌన్సిలర్ ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్, బీసీ సబ్‌ప్లాన్ తాలూకా అధ్యక్షుడు రాజేందర్ పాల్గొన్నారు.

గాలి కుంటు నివారణ టీకాల పంపిణీ

కల్వకుర్తి రూరల్ : మండలంలోని తర్నికల్ గ్రామంలోని బుధవారం 234 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ మందులను పశువైద్యులు పవన్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యాధి లక్షణాలను, పాటించాల్సిన అంశాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది లక్ష్మి, ఫణీందర్‌రెడ్డి, పాడి రైతులు ఉన్నారు.

చారకొండలో..

మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో 62 ఆవులకు, 18 గేదేలకు బుధవారం గాలికుంటు వ్యాధి టీకాలను వేశామని పశువైద్యాధికారి శివకుమార్ తెలిపారు. ఈ నెల 14 వరకు టీకాలను వేస్తామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణ తిరుమలేష్, పశువైద్య సిబ్బంది శివరాం, జంగయ్య, రైతులు నిర్మల్‌రావు, కొండల్, కృష్ణయ్య పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ మండలాధ్యక్షుడిగా శివకుమార్

వెల్దండ : వాసవీక్లబ్ మండలాధ్యక్షుడిగా పూరి శివకుమార్, వనితా క్లబ్ అధ్యక్షురాలిగా బాగ్యలక్ష్మి నియామకమయ్యారు. బుధవారం మండల నూతన కమిటీకి వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్ రమేష్ నియమకపత్రాలు అందజేశారు. ప్రధాన కార్యదర్శులుగా కృష్ణ, అనిత, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, సుప్రియ, పీఆర్‌వోగా మిర్యాల రాజయ్య పద్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, జోన్ చైర్మన్ రమేష్, నాయకులు కోటేశ్వర్, శ్రీను ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి రూరల్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాండ్ర ఫొటోగ్రాఫర్ అల్లాజీ కుటుంబ సభ్యులకు బుధవారం కల్వకుర్తి ఫొటో వీడియోగ్రాఫర్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అసోసియేషన్ నుంచి రూ.పన్నెండువేల ఐదు వందలు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్, మొయిన్‌బాబా, రవి, వాహేద్, తన్వీర్, అనిల్, హసన్, మౌలాలీ, శంకర్, సందీప్ ఉన్నారు.

పాడి పరిశ్రమతో రైతులకు లాభం

చారకొండ : కురువు పరిస్థితుల్లో కూడా పాడి పరిశ్రమతో రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని కల్వకుర్తి విజయ డైరీ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు బండెల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ వల్ల ప్రతి కుటుంబం ఆర్థికంగా, ఆరోగ్యంగా బాగుటుందన్నారు. మన ప్రాంతం వరుస కరువుతో బాధపడతున్న రైతులకు పాడి పరిశ్రమ వరంలాంటిదన్నారు. ఆనంతరం పాడిపరిశ్రమ మండల కమిటీ నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అశోక్, కొండల్‌గౌడ్ ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మెనేజర్ మల్లేశ్వర్‌గుప్త, సూపర్‌వైజర్ సత్యనారయణ, పాడి రైతులు వెంకటయ్యగౌడ్, ఆంజనేయులు, రవి, రంగారెడ్డి, జంగయ్య,పర్వత్‌రెడ్డి,ఎల్లయ్య,యాదయ్య పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఊర్కొండ : గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని, అప్పుడే గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఉప సర్పంచ్ రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రామస్వామి సూచించారు. బుధవారం మండలంలోని రాచాలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యలయం ఆవరణలో గ్రామజ్యోతిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, శేకర్‌రెడ్డి, నర్సింహ, హుస్సేన్, బంటు, నిరంజన్, అంజమ్మ, నాగమ్మ, నాయకులు రమేష్, పరుశరాములు, బాల్‌రాజ్, పర్వతాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అవగాహన

కల్వకుర్తిటౌన్ : స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో పారిశద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా ప్రదేశాల్లో చెత్త చాదారాన్ని తీసివేసి ముగ్గులు వేశారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వాముల ఇరుముడి

వెల్దండ: మండల కేంద్రంలో అయప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక బుదార్‌పేట ఆంజనేస్వామి ఆలయంలో స్వాములు హోమం నిర్వహించి ఇరుముడులను కట్టుకున్నారు.

గుడుంబా అమ్మకాలు మానేసిన వారికి ప్రభుత్వం అండ

వెల్దండ : గుడుంబా అమ్మకాలు మానేసిన వారికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని గోకారం గ్రామ పంచాయతీ పరిధిలో ఎర్రపల్లి గ్రామంలో గుడుంబా విక్రయాలు మానేసిన ఏకుల యాదమ్మకు ప్రభుత్వం ఉపాధి కల్పించేందుకు రూ. 2 లక్షలు మంజూరు చేసింది. దీంతో కిరాణం దుఖాణం పెట్టుకునేందుకు ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు ఆమెకు అనుమతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గుడుంబా విక్రయాలు మానేసిన వారికి ఉపాధీ కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వెంకటేష్, వార్డు సభ్యులు ఎర్రపల్లి శ్రీను ఉన్నారు.


గుడుంబా పునరావాస బాధితురాలితో మాట్లాడుతున్న ఎంపీడీవో

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు

చారకొండ : మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ పోచయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వెల్దండ : మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం 2018 నూతన క్యాలెండర్‌ను బుధవారం అవిష్కరించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం సమావేశానికి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్ కలిమిచెర్ల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బచ్చు రామకృష్ణ , నాయకులు మిర్యాల రాజయ్య, శివకుమార్, రమేష్, కృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వంగూరు: మండల కేంద్రంలో బుధవారం టీఎస్‌యూటీఎఫ్ 2018 క్యాలెండర్‌ను ఎంపీపీ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో హిమబిందు, ఎంఈవో శంకర్‌నాయక్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గణేష్‌రావ్, కో-ఆప్షన్ సభ్యులు హామీద్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్నయ్య, మండలాధ్యక్షుడు లింగమయ్య, సీనియర్ నాయకులు పరశురాములు,శ్రీనివాసులు, పర్వతాలు పాల్గొన్నారు.

భోజనం బాగుంది..



నేను ఈ పాఠశాలలో 5వ గతగతి నుంచి చదువుకుంటున్న. ఇప్పుడు 8వ తరగతి చదువుతున్న. ఇక్కడ భోజనం చాలా బాగుంటుంది. అన్ని సౌకర్యాలు బాగుంటాయి. మాది హైదరాబాద్‌లోని హయాత్‌నగర్. నాకు ఇంటి దగ్గరే ఉన్నట్లు ఉంది. ఇక్కడే చదివి పోలీస్ కావాలని నా లక్ష్యం.

- ఎల్.అశ్విని 8వ తరగతి, మహాత్మాజ్యోతిబాపూలే బీసీ, బాలికల గురుకుల పాఠశాల

డాక్టర్ అవుతా..



నేను 5వ తరగతి నుంచి ఇక్కడే ఉండి చదువుకుంటున్న ఇక్కడ అన్ని సౌకర్యాలూ బాగుంటాయి. మాది అచ్చంపేట మండలం బల్మూర్. డాక్టర్ కావాలన్నది నా జీవితాశయం. ఇక్కడ కల్పిస్తున్న సౌకర్యాలతో బాగా చదువుకుంటా. లక్ష్యం సాధిస్తా.

- జయశృతి, 8వ తరగతి, మహాత్మాజ్యోతిబా పూలే బీసీ, బాలికల గురుకుల పాఠశాల

వసతులు బాగున్నాయి



ఇక్కడ ఎంఈఎస్ గ్రూప్ ఇంటర్ మొదటి సంవత్సరంలో చదువుకుంటున్న. మాది జడ్చర్ల దగ్గర ముదిరెడ్డిపల్లి గ్రామం. బాలానగర్‌లో టీఎస్ఆర్‌జేసీలో ఉండి 10వ తరగతి వరకు చదువుకున్న. ఇక్కడ సీటురావడంతో ఇక్కడకువచ్చాను. గతంలో కంటే వసతులు సౌకర్యాలు చాలా బాగున్నాయి.

- ఉమ, ఇంటర్ మొదటి సంవత్సరం, మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాల

కడుపునిండా.. బువ్వ



మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాలలో..

- అన్ని గురుకుల్లాలోనూ కామన్ మెనూ
- జనవరి ఒకటి నుంచి అమల్లోకి..
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లో అమలు
- విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షాతిరేకాలు

నాగర్‌కర్నూల్ రూరల్: కార్పొరేట్ స్థాయిలో వసతులు, సౌకర్యాలు కల్పించి పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసింది.

సర్కారు. ఆయా గురుకులాల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతుల అమలులో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా చూడాలని సంకల్పించింది. ఈ మేరకు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లోనూ విద్యార్థులకు ఒకే విధమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు కొత్త మెనూను అన్ని పాఠశాలల్లోనూ అమలు ప్రారంభించింది. ఒకే మెనూ అమలు అవుతుండటంతో విద్యార్థుల్లో ఆనందోత్సాహం వెల్లివిరుస్తుంది.

వ్యత్యాసం ఉండకూడదని..

గతంలో పాలకులు ఏర్పాటు చేసిన వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు నామ్‌కే వాస్తేగా కొనసాగాయి. ఏదో పేదలకు గొప్పగా చేస్తున్నామని చెప్పుకోవడం తప్పిస్తే అమలులో మాత్రం అంతంత మాత్రంగానే ఉండేది. పేదల వసతి గృహాలంటేనే సమస్యలకు నిలయాలుగా చెప్పుకునే పరిస్థితి ఉండేది. ఇందులో రెసిడెన్షియల్ స్కూల్స్ (గురుకుల పాఠశాలలు) పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఉండేది కాదు. ఒక్కో వసతి గృహంలో ఒక్కోలా ఉండే పరిస్థితి. సౌకర్యాలు ఉండేవి కావు. కానీ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా మారిపోయింది. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో వసతుల కల్పనతోపాటు పేద వివిధ వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య అందించాలన్న సంకల్పంతో గురుకుల పాఠశలలకు శ్రీకారం చుట్టింది. ఈ విద్యార్థుల అవసరాల మేరకు విరివిగా గురుకులాలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసింది. అయితే ఆయా పాఠశాలల్లో కాస్త మెనూ అమలులో కొంత వ్యత్యాసం ఉండగా ఇప్పుడు అన్ని రెసిడెన్షియల్స్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోనూ ఒక్కటే మెనూ అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు అన్ని గురుకులాల్లోనూ ఒక్కటే అమలు అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

ప్రారంభమైన కొత్త మెనూ..

ప్రతి రోజూ దయం పాలు, బూస్ట్, సాయంత్రం స్నాక్స్‌తో పాటు నెలలో నాలుగు రోజులు చికెన్ రెండుసార్లు మటన్‌తో కూడిన భోజనం అందజేస్తారు. ముందే నిర్ణయించిన మేరకు ఉదయం టిఫన్‌లో ఆదివారం చపాతి, బోండా, చట్నీ, సోమవారం రవ్వ ఉప్మా చట్నీ, మంగళవారం పులిహోర, చట్నీ, రసం, బుధవారం కిచిడీ కర్డ్ రైతా, గురువారం పూరి, ఆలుకర్రి, శుక్రవారం ఇడ్లీ, చట్నీ, సాంబార్, శనివారం రైస్ పొంగలి అందజేస్తారు.

మధ్యాహ్నం పూట..

రోజూ సన్న బియ్యంతో అన్నంతో పాటుగా నెయ్యి, పచ్చడి అందజేస్తుండగా రోజూ వారీగా అమలు చేసే మెనూ ఈవిధంగా ఉంది.

- సోమవారం ఆలు, వంకాయ కర్రి, ఆకుకూర పప్పు, సాంబార్, పెరుగు, నెయ్యి, పచ్చడి, గుడ్డు.
- మంగళవారం బీట్‌రూట్, క్యారట్ కర్రి, టమాట పప్పు, రసం.
- బుధవారం బెండకాయ కర్రి, ఆకుకూర పప్పు, సాంబార్, పెరుగు, నెయ్యి, ఊరగాయ పచ్చడి
- గురువారం ఆలుగడ్డ కర్రి, పప్పు, టమాట రసం.
- శుక్రవారం దోసకాయ, పొట్ల కాయ కర్రి, సాంబార్, పెరుగ, నెయ్యి, పచ్చడి, గుడ్డు.
- శనివారం వెజ్ ఫ్రైడ్ రైస్, ఆలుగడ్డ మసాలా కర్రి, సాంబార్, పెరుగు, నెయ్యి, పచ్చడి.
- ఆదివారం బగారా రైస్, ఆలు ఖుర్మా, సాంబార్, పెరుగు ఇస్తారు. సాయంత్రం పూట రోజూ సేమ్యా, ఉడకబెట్టిన షెనగలు, క్యారట్ హల్వా, మిల్లెట్ కూకీస్, ఉడకబెట్టిన పెసర్లు, ఉల్లిగడ్డ పకోడి, ఫల్లీ చిక్కీలను రోజుకు ఇందులో ఏదో ఒక్కటి విద్యార్థులకు అందజేస్తారు.

రాత్రి భోజనంలో..

- సోమవారం ఆలుకర్రి, రసం, పెరుగు, పండు.
- మంగళవారం క్యాబేజి కర్రి, సాంబార్, పెరుగు, పండు.
- బుధవారం బగారారైస్, టమాటా కర్రి, పెరుగు
- గురువారం బీన్స్‌కర్రి, సాంబార్, పెరుగు, పండు.
- శుక్రవారం ఫ్రెన్చ్ బీన్స్ కర్రి, టమాట రసం
- శనివారం పప్పు, కాలిఫ్లవర్, రసం, పెరుగు, పండు.
- ఆదివారం చామగడ్డ, క్యాబేజి, టమాట కర్రీ, రసం, పెరుగు, పండు.

ఒకే మెనూ అమలవుతున్న పాఠశాలలు

జిల్లాలో 10 ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలలుండగా 5 బాలికలు, 5 బాలురకు నడుస్తున్నాయి. ఇందులో 5 రెసిడెన్షియల్స్‌లో ఇంటర్ వరకు విద్యాబోధన జరుగుతోంది. ఇవి బిజినేపల్లి, తెలకపల్లి, వంగూరు, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, లింగాల, కల్వకుర్తి జేపీనగర్, అచ్చంపేట, మన్ననూర్, వెల్దండలలో ఉన్నాయి. వీటితో పాటు జిల్లా కేంద్రంలో ఒక డిగ్రీ కలాశాల రెసిడెన్షియల్ ఉంది.

ఎస్టీ గురుకులాలు కల్వకుర్తి, అచ్చంపేటల్లో బాలికల గురుకులాలు, మన్ననూరులో బాలుర గురుకులం, అచ్చంపేటలో బాలుర డిగ్రీ కళాశాల కొనసాగుతున్నాయి. బీసీ గురుకుల పాఠశాలలు వెల్టూరు, తెలకపల్లి, తలకొండపల్లి, కోడేర్, కల్వకుర్తిలో పాఠశాలతోపాటు కళాశాల, నాగర్‌కర్నూల్‌లో కళాశాల, మహాత్మా ృతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలు కొనగాగుతున్నాయి. మైనార్టీ రెసిడెన్షియల్‌లు నాగర్‌కర్నూల్, అచ్చంపేటల్లో బాలుర, కొల్లాపూర్, కల్వకుర్తిల్లో బాలికల పాఠశాలలు కొనసాగుతున్నాయి. అదే విధంగా జిల్లాలో మొత్తం 20 కేజీబీవీలు మండలానికి ఒక్కటి చొప్పున కొనసాగుతున్నాయి. కోడేరు, వెల్దండ మండలాల్లో మాడల్ స్కూల్స్ పని చేస్తున్నాయి.



మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాలలో..



ఉయ్యాలవాడ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాలలో విద్యార్థుల భోజనాలు

సౌకర్యాలు బాగున్నాయి



ఐదవ తరగతి నుంచి ఈ పాఠశాలలో చదువుకుంటున్నా. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నా. మాది శంషాబాద్ జిల్లా ముచ్చింతల. బ్యాంక్ మేనేజర్ కావాలన్నదే నా లక్ష్యం. ఇక్కడ మంచి సౌకర్యాలు కల్పిస్తున్నారు. కొత్త మెనూ ప్రకారం మంచి భోజనం అందజేస్తున్నారు. ఇంట్లో కూడా ఇటువంటి బోజనం చేయలేం. ఇక్కడ సన్నబియ్యం, చికెన్, మటన్‌తో భోజనాలు పెడుతున్నారు.

- రమణి, పదవ తరగతి మహాత్మాజ్యోతిబా పూలే గురుకులం


మూడు పూటలా మంచి భోజనం



పాఠశాలలో మంచి వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నారు. పడుకోడానికి మంచాలు, మూడు పూటలు పౌష్టికాహారం ఇస్తున్నారు. ప్రైవేట్ స్కూల్ కన్నా మంచి సౌకర్యాలు ఉన్నాయి. సివిల్ ఇంజినీర్ కావాలన్నది నా కోరిక.

- ఎండి. నబిల్ అహ్మద్, 7వ తరగతి, మైనార్టీ రెసిడెన్షియల్ నాగర్‌కర్నూల్

డాక్టర్ అవుతా..



గతంలో ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్నా. ప్రైవేట్ స్కూల్ కన్నా ఇక్కడ చదువు ఎంతో బాగా చెబుతున్నారు. మాది వనపర్తి జిల్లా రేవల్లి. ఇక్కడ అందిస్తున్న సౌకర్యాలు, వసతులను ఉపయోగించుకొని మంచిగా చదువుకోవాలి ఉంది. పెద్దగయ్యాకా డాక్టర్ కావాలనుకుంటున్నా.

- ముస్తాఫా, 7వ తరగతి, మైనార్టీ రెసిడెన్షియల్ నాగర్‌కర్నూల్

పోలీస్ ఆఫీసరవుతా..



బాగా చదువుకొని ఎస్సై కావాలన్నది నా లక్ష్యం. సీఈసీ గ్రూప్‌లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నా. మాది ఇటిక్యాల మండలం కోదండాపురం. ఐదవ తరగతిలో ఈ పాఠశాలలో చేరాను. మూడు సంవత్సరాల నుంచి మెనూలో వసతులు, సౌకర్యాల్లో చాలా మార్పు వచ్చింది.

- శిరీష, ఇంటర్ మొదటి సంవత్సరం, మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాల

కంప్యూటర్ ఇంజనీయర్ అవుతా..



నేను ఇక్కడ ఆరవ తరగతి చదువుకుంటున్నా. ప్రైవేట్ స్కూల్ కన్నా మంచిగా చదువు చెబుతున్నారు. భోజనంతో పాటు మంచి వసతులు ఉన్నాయి. పడుకోడానికి మంచి బెడ్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉన్నాయి. కంప్యూటర్ ఇంజనీయర్ కావాలన్నదే నా కోరిక. మాది గద్వాల జిల్లా సంగాల గ్రామం.

- ఈ.పవన్‌కుమార్, మైనార్టీ రెసిడెన్నియల్ నాగర్‌కర్నూల్

ఇంట్లో ఉన్నట్లే ఉంది..



పాఠశాలలో ఇంట్లో కూడా అందించని విధంగా సన్నబియ్యంతో భోజనం, రోజు స్నాక్స్, పాలు, నెయ్యి వంటివి ఇస్తున్నారు. నాకు ఇంట్లో ఉన్నట్లే ఉంది. వంటలు చాలా బాగుంటున్నాయి. బాగా చదువుకొని పెద్దయ్యాక, ఆర్మీలో సైనికుడిగా కావాలన్నదే నా కోరిక.

- ఎండి. బషీరొద్దిన్, 7వ తరగతి, మైనార్టీ రెసిడెన్నియల్ నాగర్‌కర్నూల్

జాతీయ స్థాయిలో.. గురుకుల విద్యార్థులు

- వాలీబాల్ క్రీడల్లో రాణిస్తున్న నల్లమల యువకులు
- విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న పీడీలు
- క్రీడారంగంలో దూసుకెళ్తున్న గురుకుల విద్యార్థులు

అచ్చంపేట టౌన్: సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదివే విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం పొందే విధంగా గురుకులాల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు నిష్ణాతులైన కోచ్‌లు, పీడీల సహాయంతో క్రీడా రంగంలో రాణిస్తున్నారు. అచ్చంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరుగుతున్న క్రీడల్లో రాణిస్తూ నల్లమల ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారు. గురుకులాల సొసైటీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ విద్యార్థులకు చదువుతో పాటు, క్రీడల్లో రాణించేందుకు ఎంతో కృషి చేస్తున్నారు.

అచ్చంపేట సాంఘీక సంక్షేమ సంఘం గురుకుల విద్యార్థులు వాలీబాల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో అండర్ -19 విభాగంలో అచ్చంపేట గురుకుల పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఇదే కళాశాలకు చెందిన శ్రీశైలం జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో రాణిస్తున్నాడు. వెస్ట్ బెంగాల్‌లో డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు జరిగిన జాతీయ అసోసియేషన్ నేషనల్ మీట్‌లో శ్రీశైలం పాల్గొని ప్రతిభ కనబరిచాడు. అదే విధంగా సెప్టెంబర్ 20 నుంచి 25 వరకు యాదాద్రి జిల్లా రాజపేట్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో అచ్చంపేట జట్టు అండర్ -19 విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. కళాశాలకు చెందిన ఆంజనేయులు, మనోజ్‌కుమార్, శివలు రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారు. విద్యార్థులు క్రీడారంగంలో రాణించేందుకు కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి, పీడీ వెంకటేశ్వర్లు కృషి చేస్తున్నారు.


సంక్షేమ హాస్టల్లో చదవడం నా అదృష్టం



సాంఘీక సంక్షమ గురుకుల పాఠశాలలో నాకు సీటు రావడంతోనే నాలో ఉన్న ప్రతిభ బయట పడింది. మారుమూల ప్రాంత నిరుపేద కుటుంబంలో జన్మించిన నాకు గురుకుల పాఠశాలలో చదవడం చాలా అదృష్టం. వాలీబాల్‌లో జాతీయ స్థాయిలో రాణించడానికి ప్రిన్సిపాల్, పీడీల ప్రోత్సాహం ఎంతో ఉంది.

- శ్రీశైలం, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు


క్రీడారంగంలో విద్యార్థుల ముందంజ



క్రీడారంగంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారు. విద్యార్థులకు చదువుతో సమానంగా వారిలో దాగి ఉన్న ప్రతిభ ఆధారంగా ఆయా విభాగాల్లో ప్రోత్సహిస్తున్నాం. గురుకుల క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుంది.

- వెంకటేశ్వర్లు, పీడీ. సాంఘీక సంక్షమ గురుకుల పాఠశాల, అచ్చంపేట

ప్రభుత్వ ప్రోత్సాహం మరువలేనిది



సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత మరువలేనిది. క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తూ మారుమూల ప్రాంతాల నుంచి జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రోత్సహించడం అభినందనీయం. అచ్చంపేట గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు రాష్టస్థాయి, జాతీయ స్థాయిలో రాణించి ఈప్రాంతానికి వన్నె తెస్తున్నారు.

- బాలస్వామి, ప్రిన్సిపాల్, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, అచ్చంపేట



వాలీబాల్‌లో శిక్షణ పొందుతున్న అచ్చంపేట గురుకుల విద్యార్థులు



రాష్ట స్థాయి వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన జట్టును అభినందిస్తున్న గురుకుల సిబ్బంది (ఫైల్)



రాష్ట స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన షీల్డ్‌లతో క్రీడాకారులు (ఫైల్)

ఖేల్

అట్టహాసంగా.. అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు

- ఐదు రోజులపాటు జరగనున్న క్రీడాపోటీలు
- పాల్గొన్న 12 జట్ల క్రీడాకారులు
- మొదటి రోజు మహబూబ్‌నగర్ జట్టుపై అచ్చంపేట కేజీఆర్ జట్టు విజయం

అచ్చంపేటటౌన్: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మారకార్థం అచ్చంపేట క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. పోటీలను అచ్చంపేట నగర పంచాయతీ చైర్మెన్ తులసీరాం, ఎంపీపీ పర్వతాలు, జెడ్పీటీసీ రామకృష్ణారెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్‌లు ప్రారంభించారు. ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈపోటీలకు రాష్టంలోని వివిధ ప్రాంతాల నుంచి 12 జట్లు పాల్గొన్నాయి. బుధవారం జరిగిన మొదటి మ్యాచ్‌లో మహబూబ్‌నగర్ క్రికెట్ క్లబ్ - కేజీఆర్ అచ్చంపేట జట్లమధ్య పోటీ సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్‌నగర్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 94పరుగులు చేసింది. మహబూబ్‌నగర్ జట్టు బ్యాట్స్‌మెన్ భాను 55 పరుగులు చేయగా, కేశవ్ 19 పరుగులు చేశారు. అచ్చంపేట జట్టు బౌలర్ సోహెల్ రెండు ఓవర్లు బౌలింగ్ చేసి 15 పరుగులిచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 95 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన అచ్చంపేట క్రికెట్ జట్టు కేవలం ఆరు ఓవర్లలోనే ఒక వికెట్ నష్టపోయి 95 పరుగులు సాధించి విజయం సాధించారు. సోహెల్ 58 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్ అవార్డు దక్కించుకున్నారు. మహబూబ్‌నగర్ బౌలర్ శ్రీనువాస్ 2-22-1 వికెట్ పడగొట్టాడు.

అనంతరం జరిగిన రెండవ మ్యాచ్‌లో అక్రం క్రికెట్ క్లబ్ హైదరాబాద్- అచ్చంపేట జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన అచ్చంపేట జట్టు ఫీల్డింగ్‌ను ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 110 పరుగులు చేసింది. బ్యాట్స్‌మెన్ సుజాద్ 56 పరుగులు చేయగా, రఘు 24 పరుగులు చేశాడు. అచ్చంపేట బౌలర్ ఖదీర్ 3-10-2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 111 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భ అచ్చంపేట జట్టు నిర్ణీత ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేసి ఓటమి చెందింది. అచ్చంపేట జట్టు బ్యాట్స్ మెన్ లక్ష్మన్ 30 పరుగులు చేయగా, సల్మాన్ 22 పరుగులు చేశాడు. హైదరాబాద్ జట్టు బౌలర్ అఫ్రోజ్ 3 ఓవర్లు వేసి 21పరుగులిచ్చి 2వికెట్లు పడగొట్టాడు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సుజాద్ దక్కించుకున్నాడు. మ్యాచ్‌లకు హైదరాక్రికెట్ సంఘం అంపైర్లు ఎస్కు శ్రీనువాసరావు, రాజు, అపైర్లుగా వ్యవహరించారు.

ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రూ. లక్ష బహుమతి, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు నగర పంచాయతీ చైర్మెన్ తులసీరాం రూ. 50వేలతో పాటు ట్రోఫీని అందజేయనున్నారు. ఈకార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మెన్ రాజు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు శివ, శ్రీనువాస్, మనోహర్ ప్రసాద్, నేతలు మంజూర్ రఘురాం, అన్వర్, రహమత్, ఖలీల్ తెలిపారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నేతలు

భోజనం బాగుంది..



నేను ఈ పాఠశాలలో 5వ గతగతి నుంచి చదువుకుంటున్న. ఇప్పుడు 8వ తరగతి చదువుతున్న. ఇక్కడ భోజనం చాలా బాగుంటుంది. అన్ని సౌకర్యాలు బాగుంటాయి. మాది హైదరాబాద్‌లోని హయాత్‌నగర్. నాకు ఇంటి దగ్గరే ఉన్నట్లు ఉంది. ఇక్కడే చదివి పోలీస్ కావాలని నా లక్ష్యం.

- ఎల్.అశ్విని 8వ తరగతి, మహాత్మాజ్యోతిబాపూలే బీసీ, బాలికల గురుకుల పాఠశాల

డాక్టర్ అవుతా..



నేను 5వ తరగతి నుంచి ఇక్కడే ఉండి చదువుకుంటున్న ఇక్కడ అన్ని సౌకర్యాలూ బాగుంటాయి. మాది అచ్చంపేట మండలం బల్మూర్. డాక్టర్ కావాలన్నది నా జీవితాశయం. ఇక్కడ కల్పిస్తున్న సౌకర్యాలతో బాగా చదువుకుంటా. లక్ష్యం సాధిస్తా.

- జయశృతి, 8వ తరగతి, మహాత్మాజ్యోతిబా పూలే బీసీ, బాలికల గురుకుల పాఠశాల

వసతులు బాగున్నాయి



ఇక్కడ ఎంఈఎస్ గ్రూప్ ఇంటర్ మొదటి సంవత్సరంలో చదువుకుంటున్న. మాది జడ్చర్ల దగ్గర ముదిరెడ్డిపల్లి గ్రామం. బాలానగర్‌లో టీఎస్ఆర్‌జేసీలో ఉండి 10వ తరగతి వరకు చదువుకున్న. ఇక్కడ సీటురావడంతో ఇక్కడకువచ్చాను. గతంలో కంటే వసతులు సౌకర్యాలు చాలా బాగున్నాయి.

- ఉమ, ఇంటర్ మొదటి సంవత్సరం, మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాల



మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాలలో..

కడుపునిండా.. బువ్వ

- అన్ని గురుకుల్లాలోనూ కామన్ మెనూ
- జనవరి ఒకటి నుంచి అమల్లోకి..
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లో అమలు
- విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షాతిరేకాలు



నాగర్‌కర్నూల్ రూరల్: కార్పొరేట్ స్థాయిలో వసతులు, సౌకర్యాలు కల్పించి పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసింది.

సర్కారు. ఆయా గురుకులాల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతుల అమలులో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా చూడాలని సంకల్పించింది. ఈ మేరకు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లోనూ విద్యార్థులకు ఒకే విధమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు కొత్త మెనూను అన్ని పాఠశాలల్లోనూ అమలు ప్రారంభించింది. ఒకే మెనూ అమలు అవుతుండటంతో విద్యార్థుల్లో ఆనందోత్సాహం వెల్లివిరుస్తుంది.

వ్యత్యాసం ఉండకూడదని..

గతంలో పాలకులు ఏర్పాటు చేసిన వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు నామ్‌కే వాస్తేగా కొనసాగాయి. ఏదో పేదలకు గొప్పగా చేస్తున్నామని చెప్పుకోవడం తప్పిస్తే అమలులో మాత్రం అంతంత మాత్రంగానే ఉండేది. పేదల వసతి గృహాలంటేనే సమస్యలకు నిలయాలుగా చెప్పుకునే పరిస్థితి ఉండేది. ఇందులో రెసిడెన్షియల్ స్కూల్స్ (గురుకుల పాఠశాలలు) పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఉండేది కాదు. ఒక్కో వసతి గృహంలో ఒక్కోలా ఉండే పరిస్థితి. సౌకర్యాలు ఉండేవి కావు. కానీ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా మారిపోయింది. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో వసతుల కల్పనతోపాటు పేద వివిధ వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య అందించాలన్న సంకల్పంతో గురుకుల పాఠశలలకు శ్రీకారం చుట్టింది. ఈ విద్యార్థుల అవసరాల మేరకు విరివిగా గురుకులాలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసింది. అయితే ఆయా పాఠశాలల్లో కాస్త మెనూ అమలులో కొంత వ్యత్యాసం ఉండగా ఇప్పుడు అన్ని రెసిడెన్షియల్స్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోనూ ఒక్కటే మెనూ అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు అన్ని గురుకులాల్లోనూ ఒక్కటే అమలు అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

ప్రారంభమైన కొత్త మెనూ..

ప్రతి రోజూ దయం పాలు, బూస్ట్, సాయంత్రం స్నాక్స్‌తో పాటు నెలలో నాలుగు రోజులు చికెన్ రెండుసార్లు మటన్‌తో కూడిన భోజనం అందజేస్తారు. ముందే నిర్ణయించిన మేరకు ఉదయం టిఫన్‌లో ఆదివారం చపాతి, బోండా, చట్నీ, సోమవారం రవ్వ ఉప్మా చట్నీ, మంగళవారం పులిహోర, చట్నీ, రసం, బుధవారం కిచిడీ కర్డ్ రైతా, గురువారం పూరి, ఆలుకర్రి, శుక్రవారం ఇడ్లీ, చట్నీ, సాంబర్, శనివారం రైస్ పొంగలి అందజేస్తారు.

మధ్యాహ్నం పూట..

రోజూ సన్న బియ్యంతో అన్నంతో పాటుగా నెయ్యి, పచ్చడి అందజేస్తుండగా రోజూ వారీగా అమలు చేసే మెనూ ఈవిధంగా ఉంది.

- సోమవారం ఆలు, వంకాయ కర్రి, ఆకుకూర పప్పు, సాంబార్, పెరుగు, నెయ్యి, పచ్చడి, గుడ్డు.
- మంగళవారం బీట్‌రూట్, క్యారట్ కర్రి, టమాట పప్పు, రసం.
- బుధవారం బెండకాయ కర్రి, ఆకుకూర పప్పు, సాంబార్, పెరుగు, నెయ్యి, ఊరగాయ పచ్చడి
- గురువారం ఆలుగడ్డ కర్రి, పప్పు, టమాట రసం.
- శుక్రవారం దోసకాయ, పొట్ల కాయ కర్రి, సాంబార్, పెరుగ, నెయ్యి, పచ్చడి, గుడ్డు.
- శనివారం వెజ్ ఫ్రైడ్ రైస్, ఆలుగడ్డ మసాలా కర్రి, సాంబార్, పెరుగు, నెయ్యి, పచ్చడి.
- ఆదివారం బగారా రైస్, ఆలు ఖుర్మా, సాంబార్, పెరుగు ఇస్తారు. సాయంత్రం పూట రోజూ సేమ్యా, ఉడకబెట్టిన షెనగలు, క్యారట్ హల్వా, మిల్లెట్ కూకీస్, ఉడకబెట్టిన పెసర్లు, ఉల్లిగడ్డ పకోడి, ఫల్లీ చిక్కీలను రోజుకు ఇందులో ఏదో ఒక్కటి విద్యార్థులకు అందజేస్తారు.

రాత్రి భోజనంలో..

- సోమవారం ఆలుకర్రి, రసం, పెరుగు, పండు.
- మంగళవారం క్యాబేజి కర్రి, సాంబార్, పెరుగు, పండు.
- బుధవారం బగారారైస్, టమాటా కర్రి, పెరుగు
- గురువారం బీన్స్‌కర్రి, సాంబార్, పెరుగు, పండు.
- శుక్రవారం ఫ్రెన్చ్ బీన్స్ కర్రి, టమాట రసం
- శనివారం పప్పు, కాలిఫ్లవర్, రసం, పెరుగు, పండు.
- ఆదివారం చామగడ్డ, క్యాబేజి, టమాట కర్రీ, రసం, పెరుగు, పండు.

ఒకే మెనూ అమలవుతున్న పాఠశాలలు

జిల్లాలో 10 ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలలుండగా 5 బాలికలు, 5 బాలురకు నడుస్తున్నాయి. ఇందులో 5 రెసిడెన్షియల్స్‌లో ఇంటర్ వరకు విద్యాబోధన జరుగుతోంది. ఇవి బిజినేపల్లి, తెలకపల్లి, వంగూరు, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, లింగాల, కల్వకుర్తి జేపీనగర్, అచ్చంపేట, మన్ననూర్, వెల్దండలలో ఉన్నాయి. వీటితో పాటు జిల్లా కేంద్రంలో ఒక డిగ్రీ కలాశాల రెసిడెన్షియల్ ఉంది.

ఎస్టీ గురుకులాలు కల్వకుర్తి, అచ్చంపేటల్లో బాలికల గురుకులాలు, మన్ననూరులో బాలుర గురుకులం, అచ్చంపేటలో బాలుర డిగ్రీ కళాశాల కొనసాగుతున్నాయి. బీసీ గురుకుల పాఠశాలలు వెల్టూరు, తెలకపల్లి, తలకొండపల్లి, కోడేర్, కల్వకుర్తిలో పాఠశాలతోపాటు కళాశాల, నాగర్‌కర్నూల్‌లో కళాశాల, మహాత్మా ̧యతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలు కొనగాగుతున్నాయి. మైనార్టీ రెసిడెన్షియల్‌లు నాగర్ కర్నూల్, అచ్చంపేటల్లో బాలుర, కొల్లాపూర్, కల్వకుర్తిల్లో బాలికల పాఠశాలలు కొనసాగుతున్నాయి. అదే విధంగా జిల్లాలో మొత్తం 20 కేజీబీవీలు మండలానికి ఒక్కటి చొప్పున కొనసాగుతున్నాయి. కోడేరు, వెల్దండ మండలాల్లో మాడల్ స్కూల్స్ పని చేస్తున్నాయి.



ఉయ్యాలవాడ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాలలో విద్యార్థుల భోజనాలు

సౌకర్యాలు బాగున్నాయి



ఐదవ తరగతి నుంచి ఈ పాఠశాలలో చదువుకుంటున్నా. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నా. మాది శంషాబాద్ జిల్లా ముచ్చింతల. బ్యాంక్ మేనేజర్ కావాలన్నదే నా లక్ష్యం. ఇక్కడ మంచి సౌకర్యాలు కల్పిస్తున్నారు. కొత్త మెనూ ప్రకారం మంచి భోజనం అందజేస్తున్నారు. ఇంట్లో కూడా ఇటువంటి బోజనం చేయలేం. ఇక్కడ సన్నబియ్యం, చికెన్, మటన్‌తో భోజనాలు పెడుతున్నారు.

- రమణి, పదవ తరగతి మహాత్మాజ్యోతిబా పూలే గురుకులం

మూడు పూటలా మంచి భోజనం



పాఠశాలలో మంచి వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నారు. పడుకోడానికి మంచాలు, మూడు పూటలు పౌష్టికాహారం ఇస్తున్నారు. ప్రైవేట్ స్కూల్ కన్నా మంచి సౌకర్యాలు ఉన్నాయి. సివిల్ ఇంజినీర్ కావాలన్నది నా కోరిక.

- ఎండి. నబిల్ ఆహ్మద్, 7వ తరగతి, మైనార్టీ రెసిడెన్షియల్ నాగర్‌కర్నూల్

డాక్టర్ అవుతా..



గతంలో ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్నా. ప్రైవేట్ స్కూల్ కన్నా ఇక్కడ చదువు ఎంతో బాగా చెబుతున్నారు. మాది వనపర్తి జిల్లా రేవల్లి. ఇక్కడ అందిస్తున్న సౌకర్యాలు, వసతులను ఉపయోగించుకొని మంచిగా చదువుకోవాలి ఉంది. పెద్దగయ్యాకా డాక్టర్ కావాలనుకుంటున్నా.

- ముస్తాఫా, 7వ తరగతి, మైనార్టీ రెసిడెన్షియల్ నాగర్‌కర్నూల్



మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాలలో..

పోలీస్ ఆఫీసరవుతా..



బాగా చదువుకొని ఎస్సై కావాలన్నది నా లక్ష్యం. సీఈసీ గ్రూప్‌లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నా. మాది ఇటిక్యాల మండలం కోదండాపురం. ఐదవ తరగతిలో ఈ పాఠశాలలో చేరాను. మూడు సంవత్సరాల నుంచి మెనూలో వసతులు, సౌకర్యాల్లో చాలా మార్పు వచ్చింది.

- శిరీష, ఇంటర్ మొదటి సంవత్సరం, మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాల

కంప్యూటర్ ఇంజనీయర్ అవుతా..



నేను ఇక్కడ ఆరవ తరగతి చదువుకుంటున్నా. ప్రైవేట్ స్కూల్ కన్నా మంచిగా చదువు చెబుతున్నారు. భోజనంతో పాటు మంచి వసతులు ఉన్నాయి. పడుకోడానికి మంచి బెడ్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉన్నాయి. కంప్యూటర్ ఇంజనీయర్ కావాలన్నదే నా కోరిక. మాది గద్వాల జిల్లా సంగాల గ్రామం.

- ఈ.పవన్‌కుమార్, మైనార్టీ రెసిడెన్షియల్ నాగర్‌కర్నూల్

ఇంట్లో ఉన్నట్లే ఉంది..



పాఠశాలలో ఇంట్లో కూడా అందించని విధంగా సన్నబియ్యంతో భోజనం, రోజు స్నాక్స్, పాలు, నెయ్యి వంటివి ఇస్తున్నారు. నాకు ఇంట్లో ఉన్నట్లే ఉంది. వంటలు చాలా బాగుంటున్నాయి. బాగా చదువుకొని పెద్దయ్యాక, ఆర్మీలో సైనికుడిగా కావాలన్నదే నా కోరిక.

- ఎండి. బషీరొద్దిన్, 7వ తరగతి, మైనార్టీ రెసిడెన్షియల్ నాగర్‌కర్నూల్

జాతీయ స్థాయిలో.. గురుకుల విద్యార్థులు

- వాలీబాల్ క్రీడల్లో రాణిస్తున్న నల్లమల యువకులు
- విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న పీడీలు
- క్రీడారంగంలో దూసుకెళ్తున్న గురుకుల విద్యార్థులు

అచ్చంపేట టౌన్: సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదివే విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం పొందే విధంగా గురుకులాల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు నిష్ణాతులైన కోచ్‌లు, పీడీల సహాయంతో క్రీడా రంగంలో రాణిస్తున్నారు. అచ్చంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరుగుతున్న క్రీడల్లో రాణిస్తూ నల్లమల ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారు. గురుకులాల సొసైటీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ విద్యార్థులకు చదువుతో పాటు, క్రీడల్లో రాణించేందుకు ఎంతో కృషి చేస్తున్నారు.

అచ్చంపేట సాంఘీక సంక్షేమ సంఘం గురుకుల విద్యార్థులు వాలీబాల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో అండర్ -19 విభాగంలో అచ్చంపేట గురుకుల పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఇదే కళాశాలకు చెందిన శ్రీశైలం జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో రాణిస్తున్నాడు. వెస్ట్ బెంగాల్‌లో డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు జరిగిన జాతీయ అసోసియేషన్ నేషనల్ మీట్‌లో శ్రీశైలం పాల్గొని ప్రతిభ కనబరిచాడు. అదే విధంగా సెప్టెంబర్ 20 నుంచి 25 వరకు యాదాద్రి జిల్లా రాజపేట్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో అచ్చంపేట జట్టు అండర్ -19 విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. కళాశాలకు చెందిన ఆంజనేయులు, మనోజ్‌కుమార్, శివలు రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారు. విద్యార్థులు క్రీడారంగంలో రాణించేందుకు కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి, పీడీ వెంకటేశ్వర్లు కృషి చేస్తున్నారు.


సంక్షేమ హాస్టల్లో చదవడం నా అదృష్టం



సాంఘీక సంక్షమ గురుకుల పాఠశాలలో నాకు సీటు రావడంతోనే నాలో ఉన్న ప్రతిభ బయట పడింది. మారుమూల ప్రాంత నిరుపేద కుటుంబంలో జన్మించిన నాకు గురుకుల పాఠశాలలో చదవడం చాలా అదృష్టం. వాలీబాల్‌లో జాతీయ స్థాయిలో రాణించడానికి ప్రిన్సిపాల్, పీడీల ప్రోత్సాహం ఎంతో ఉంది.

- శ్రీశైలం, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు

క్రీడారంగంలో విద్యార్థుల ముందంజ



క్రీడారంగంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారు. విద్యార్థులకు చదువుతో సమానంగా వారిలో దాగి ఉన్న ప్రతిభ ఆధారంగా ఆయా విభాగాల్లో ప్రోత్సహిస్తున్నాం. గురుకుల క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుంది.

- వెంకటేశ్వర్లు, పీడీ. సాంఘీక సంక్షమ గురుకుల పాఠశాల, అచ్చంపేట

ప్రభుత్వ ప్రోత్సాహం మరువలేనిది



సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత మరువలేనిది. క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తూ మారుమూల ప్రాంతాల నుంచి జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రోత్సహించడం అభినందనీయం. అచ్చంపేట గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు రాష్టస్థాయి, జాతీయ స్థాయిలో రాణించి ఈప్రాంతానికి వన్నె తెస్తున్నారు.

- బాలస్వామి, ప్రిన్సిపాల్, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, అచ్చంపేట



వాలీబాల్‌లో శిక్షణ పొందుతున్న అచ్చంపేట గురుకుల విద్యార్థులు



రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన జట్టును అభినందిస్తున్న గురుకుల సిబ్బంది (ఫైల్)



రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన షీల్డ్‌లతో క్రీడాకారులు (ఫైల్)

ఖేల్

అట్టహాసంగా.. అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు

- ఐదు రోజులపాటు జరగనున్న క్రీడాపోటీలు
- పాల్గొన్న 12 జట్ల క్రీడాకారులు
- మొదటి రోజు మహబూబ్‌నగర్ జట్టుపై అచ్చంపేట కేజీఆర్ జట్టు విజయం

అచ్చంపేటటౌన్: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మారకార్థం అచ్చంపేట క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. పోటీలను అచ్చంపేట నగర పంచాయతీ చైర్మెన్ తులసీరాం, ఎంపీపీ పర్వతాలు, జెడ్పీటీసీ రామకృష్ణారెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్‌లు ప్రారంభించారు. ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈపోటీలకు రాష్టంలోని వివిధ ప్రాంతాల నుంచి 12 జట్లు పాల్గొన్నాయి. బుధవారం జరిగిన మొదటి మ్యాచ్‌లో మహబూబ్‌నగర్ క్రికెట్ క్లబ్ - కేజీఆర్ అచ్చంపేట జట్లమధ్య పోటీ సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్‌నగర్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 94పరుగులు చేసింది. మహబూబ్‌నగర్ జట్టు బ్యాట్స్‌మెన్ భాను 55 పరుగులు చేయగా, కేశవ్ 19 పరుగులు చేశారు. అచ్చంపేట జట్టు బౌలర్ సోహెల్ రెండు ఓవర్లు బౌలింగ్ చేసి 15 పరుగులిచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 95 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన అచ్చంపేట క్రికెట్ జట్టు కేవలం ఆరు ఓవర్లలోనే ఒక వికెట్ నష్టపోయి 95 పరుగులు సాధించి విజయం సాధించారు. సోహెల్ 58 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్ అవార్డు దక్కించుకున్నారు. మహబూబ్‌నగర్ బౌలర్ శ్రీనువాస్ 2-22-1 వికెట్ పడగొట్టాడు.

అనంతరం జరిగిన రెండవ మ్యాచ్‌లో అక్రం క్రికెట్ క్లబ్ హైదరాబాద్- అచ్చంపేట జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన అచ్చంపేట జట్టు ఫీల్డింగ్‌ను ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 110 పరుగులు చేసింది. బ్యాట్స్‌మెన్ సుజాద్ 56 పరుగులు చేయగా, రఘు 24 పరుగులు చేశాడు. అచ్చంపేట బౌలర్ ఖదీర్ 3-10-2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 111 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భ అచ్చంపేట జట్టు నిర్నీత ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేసి ఓటమి చెందింది. అచ్చంపేట జట్టు బ్యాట్స్ మెన్ లక్ష్మన్ 30 పరుగులు చేయగా, సల్మాన్ 22 పరుగులు చేశాడు. హైదరాబాద్ జట్టు బౌలర్ అఫ్రోజ్ 3 ఓవర్లు వేసి 21పరుగులిచ్చి 2వికెట్లు పడగొట్టాడు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సుజాద్ దక్కించుకున్నాడు. మ్యాచ్‌లకు హైదరాక్రికెట్ సంఘం అంపైర్లు ఎస్‌కు శ్రీనువాసరావు, రాజు, అఫైర్లుగా వ్యవహరించారు.

ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రూ. లక్ష బహుమతి, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు నగర పంచాయతీ చైర్మెన్ తులసీరాం రూ. 50వేలతో పాటు ట్రోఫీని అందజేయనున్నారు. ఈకార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మెన్ రాజు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు శివ, శ్రీనువాస్, మనోహర్ ప్రసాద్, నేతలు మంజూర్ రఘురాం, అన్వర్, రహమత్, ఖలీల్ తెలిపారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నేతలు

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

The new director of SFIO is ?



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



Current Affairs

1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver
c. Gold d. None

14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

నాగర్‌కర్నూల్

ntnews.com ntngkl.com

లట్టుపల్లి చెరువుకు సాగునీరందించండి

బిజినేపల్లి : లట్టుపల్లి గ్రామ చెరువులోకి ఎంజీకేఎల్ఐ నీటిని మళ్లించాలని బుధవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని లట్టుపల్లి గ్రామస్తులు కలిసి విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయడంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. వీటిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గ్రామ నాయకులు గోపి, బాలయ్యలు ఉన్నారు.

12 నుంచి లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాలు

తిమ్మాజిపేట : సంక్రాతి సందర్భంగా ఈ నెల 12 నుంచి మండలంలోని అప్పాజిపల్లి నర్సన్న గుట్టపై లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా 14న నిర్వహించే కల్యాణోత్సవానికి హాజరుకావాలని బుధవారం దేవస్థాన కమిటీ చైర్మన్ నర్సింహ్మారావు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ మంజు ల, ఆలయ కమిటీ కార్యదర్శి రాంచంద్రారెడ్డి, సభ్యులు రాందేవ్‌రెడ్డి, బాలస్వామి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి

తాడూరు : వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టే విధంగా మనమందరం కృ షి చేయాలని తాడూరు సర్పంచ్ యార సుజాత పిలుపునిచ్చారు. బుధవారం గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ మండల కేంద్రం గ్రామాలకు ఆదర్శంగా ఉండే విధంగా వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం, వార్డు మెంబర్లు, యువతీ,యువకులు అందరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, కార్యదర్శి శివ, వార్డు మెంబర్లు ఉన్నారు.

అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

తిమ్మాజిపేట : గుమ్మకొండలో 90 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తైందని, మిగిలిన వారు వెంటనే మరుగుదొడ్లు నిర్మించుకొని స్వచ్ఛ గ్రామంగా మార్చేందుకు సహకరించాలని సర్పంచ్ అనిత పేర్కొన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ ఇంకుడు గుంతలను కూడా నిర్మించుకోవాలని, ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని వార్డు సభ్యులకు సూచించారు. అలాగే గ్రామాభివృద్ధి కోసం పన్నులు చెల్లించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి మమత, టీఆర్ఎస్ నేత సత్యంయాదవ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ

తిమ్మాజిపేట : మండలంలో గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుంది. బుధవారం మండలంలోని రాళ్లచెరువుతండా, ఆవంచ, బుద్దసముద్రం గ్రామాల్లో మొత్తం 778 పశువులు, గేదలకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు పశువులకు వచ్చే వ్యాధులు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

పశువులకు గాలికుంటు టీకాలు..

తాడూరు/ బిజేపల్లి : మండలంలోని ఎంగంపల్లి, ఐతోల్ గ్రామాల్లోని పశువులకు బుధవా రం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకాలను వేసినట్లు పశువైద్య సిబ్బం ది తెలిపారు. ఈ సందర్భంగా 478 పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది రాజేష్, రమేష్, మధు, అసియాబేగం పాల్గొన్నారు. అలాగే బిజినేపల్లి మండలంలోని గుడ్లనర్వలో బుధవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున్, వెంకటేష్‌రెడ్డి, నిరంజన్, శ్రీనివాసులు ఉన్నారు.

గోదాం మంజూరు చేయండి

